విలిపాస్నాలు

భరవళ్లె భాగావతి

రాత్రి....

పదకొండు గంటలు దాటుతోంది. భూగోళం మీద బోర్లించిన చీకటి కప్పులా నల్లగా వుంది ఆకాశం. విషాదంగా ముగిసిన రసజీవుల అంతిమ శ్వాసలా వీస్తోంది గాలి. అప్పటికే ఆ పల్లెటూళ్లో చాలామంది దీపాలు ఆర్పేసి నిద్రాదేవి ఒడిలోకి జారిపోయారు. కానీ... జానకిరామయ్య యింటి వరండాలో మాత్రం యింకా దీపం గుడ్డిగా వెలుగుతూనే వుంది.

ఆ యింటి వరండాలో మంచంపై పడుకుని వున్న జానకిరామయ్య ఊపిరి అందక మెలికలు తిరిగిపోతూ చావు బతుకుల నడుమ ఊగిసలాడుచున్నాడు. ఆ మంచానికి కొంచెం ఎడం వేపు కూర్చున్న అతని భార్య యశోదమ్మ ఎరుపెక్కిన కళ్లతో.... విషాదపూరిత ముఖంతో.... మూర్తీభవించిన శోకంలా వుంది.

మరణయాతన అనుభవిస్తున్న తన భర్తను చూస్తుంటే యశోదమ్మ హృదయం బొల్లి గద్ద కాళ్ల మధ్య యిరుక్కుపోయిన కోడిపిల్లలా గింజుకోసాగింది. ఎలాంటి అభిప్రాయ భేదాలు లేకుండా సుమారు ముప్పయి సంవత్సరాలుగా జానకిరామయ్యతో సహజీవనం సాగిస్తున్న ఉత్తమ యిల్లాలు యశోదమ్మ.

ఏ యిల్లాలైనా తన భర్త సమక్షంలోనే తాను కన్ను మూయాలని కోరుకుంటుంది. కాని తన కళ్ల ముందే తన భర్త ఆఖరి శ్వాసను వీల్చే దృశ్యాన్ని చూస్తున్నప్పుడు... ఆ యిల్లాలు అనుభవించే బాధ, ఆమె గుండెల్లో ధ్వనించే వేదన ఏ రచయిత కలానికీ, ఏ గాయకుని యొక్క గళానికీ, ఏ చిత్రకారుడి కుంచెకూ అందవు.

నిశ్శబ్దం అలుముకున్న ఆ యింటి వరండాలో అప్పుడప్పుడు జానకిరామయ్య మూలుగు క్రమబద్ధంగా ధ్వనిస్తోంది. ఆ మూలుగు వింటున్న కొద్దీ యశోదమ్మ ఏడుపు ఉధృతమవసాగింది. ఆ యింటి వరండాలో చేరిన యిరుగు పొరుగు ఓ అయిదారుగురు వ్యక్తులు యశోదమ్మను ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు.

"టెలిగ్రామిచ్చి నాలుగు రోజులు అవుతోంది. వాడికది వెంటనే అందినట్టు లేదు. అందుకే యింత ఆలస్యం. ఈసరికి రమణ ఏ రైల్లోనో తప్పకుండా వస్తూ వుంటాడు" – రమణ వస్తాడనే నమ్మకం నిజంగా తనకు లేకపోయినప్పటికీ యశోదమ్మకు ధైర్యం చెప్పే ఉద్దేశ్యంతో ఆ మాట అన్నాడు కరణం.

'రమణ' అనే పదం కరణం నోట్లోంచి అలా వెలువడగానే ఆతృతగా కళ్లు తెరచి చూశాడు జానకిరామయ్య. 'గొడ్రాలు' అని లోకం చేత ముద్ర వేయించుకున్న ఒక యిల్లాలికి డాక్టర్ ద్వారా తను గర్భవతనే విషయం తెలిసినప్పుడు... ఆ స్త్రీ కళ్ళలోని మెరుపులా జానకిరామయ్య కళ్ళలో ఆక్షణంలో ఆనందం..: ఆరాటం... ఆతృత...

కానీ... ఆ ఆనందమంతా నిప్పు మీద పడ్డ నీటి బిందువులా ... క్షణంలో ఆయన కళ్లల్లోంచి ఆవిరైపోయింది. ఏ కొడుకు కోసం జానకిరామయ్య జారిపోయే ప్రాణాన్ని లాక్కుంటూ తన కళ్ళలో వొత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నాడో ఆ కొడుకు యింకా రాలేదన్న నిజం ఆ ముసలి హృదయాన్ని బలంగా బరిసెపోటు పొడుస్తోంది. తన కొడుకు వస్తాడనే నమ్మకం ఆయనలో నశిస్తోంది.

"రమణ" – అంటూ జానకిరామయ్య పెదవులు మెల్లగా వణికాయి. ఎక్కడో అగాధాలు అడుగు నుంచి వచ్చిన ఆ పిలుపు కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో వున్న రమణ కెలా వినబడుతుంది? ఈ వ్యాపార నాగరికతా ప్రపంచంలో... ఆర్థిక సంబంధాలు ఆధిపత్యాన్ని చలాయించే ఈ ఆధునిక సమాజంలో ఒక తండ్రి ఆర్తనాదాన్ని ఏ శక్తి కొడుకు చెవిలో పడెయ్యగలదు?

"నాకు... నాకు తెలుసు. వాడు.... వాడు రాడు" – ఆ మాట అంటుంటే జానకిరామయ్య కళ్ల నుండి అశ్రువులు ఉప్పెనలా పొంగాయి. ఎన్నో సంవత్సరాలుగా కొడుకు పట్ల తనలో పెంచుకున్న మమకారం... మంచుగడ్డలా కరిగిపోతూ ఆయన కళ్ళ ద్వారా అశ్రువులై పొంగి చెక్కిలిపై జారిపోతున్నాయి.

"బావా! నువ్వు అనవసరంగా దిగులు పడకు. అవసాన దశలో తండ్రిని చూడడానికి రాకుండా వుండేందుకు వాడేమన్నా మనసూ, మమకారాలు లేని పశువనుకున్నావా? వేళకు ఆ టెలిగ్రామ్ అందిందో లేదో పైగా చాలా దూరమాయె" – అంటూ జానకిరామయ్యను సముదాయించాడు పక్కింటి శంకరయ్య.

ఈ సమాజంలో ఉన్నత స్థాయి కోసం ప్రతిక్షణం ప్రాకులాడుతూ, హోదాల కోసం ఆరాట పడుతూ, పార్టీలతో, ఫంక్షన్లతో క్షణం తీరిక లేకుండా జీవితాన్ని కొనసాగిస్తున్న వ్యాపార దృక్పథం గల ఆధునిక మానవుడి దృష్టిలో మమతలూ, మమకారాలూ, ఆత్మీయతలూ, అన్నీ అర్థం లేని సెంటిమెంట్స్ మాత్రమే.

క్షణాలు దొర్లిపోతున్నాయి. . జానకిరామయ్య యింటి వరండాలో చేరిన యిరుగు పొరుగు... అర్ధరాత్రి కావడం చేత అక్కడి నుండి ఒక్కొక్కరే లేచి తమ యిళ్ళకు వెళ్ళిపోయారు. ఆ వరండాలో యశోదమ్మ మాత్రమే మిగిలిపోయింది. వారం రోజుల నుండి సరిగ్గా నిద్ర లేకపోవడం చేత ఆమె కళ్ళు మండుతున్నాయి.

ఆ వరండాలో వున్న స్తంభానికి అనుకుని కూర్చుని గేటు వేపే చూడసాగింది యశోదమ్మ. ఆ గేటు ఎప్పుడు చప్పుడు చేస్తుందా గేటును తెరుచుకుని తన కొడుకు ఎప్పుడు లోనికి ప్రవేశిస్తాడా అని ఆతృతగా ఎదురు చూడసాగింది. ఆ మాతృమూర్తి నయనాలలో కొడుకు పట్ల ఆశ మిణుకు మిణుకు మంటోంది.

చిన్నప్పుడు రమణ జానకిరామయ్యను విడిచి ఒక్క క్షణం కూడా వుండేవాడు కాదు. ఆయన పొలం వేపు బయలుదేరినా, సంతకు ప్రయాణమైనా 'నేనూ వస్తా'నంటూ ఆయన దోవతిని పట్టుకుని వెంట పడేవాడు రమణ. 'వద్దు లోపలికి పోరా' అంటూ జానకిరామయ్య కొడుకును బుజ్జగించే వాడు, గదమాయించే వాడు.

తండ్రి వద్దని వారించినా పసితనంలో వెంటపడిన రమణ... యిప్పుడు ఆ తండ్రి చావుబ్రతుకుల నడుమ ఉన్నాడని ఉత్తరాలు రాసినా, టెలిగ్రామిచ్చినా రాలేదు. తమ జీవితపు చరమ క్షణాలను కొడుకు నీడలోనే గడిపెయ్యాలని గంపెడు కలలు కన్న ఆ తల్లి తండ్రులను కనీసం తన నీడను కూడా తాకనివ్వలేదు రమణ.

జానకిరామయ్యకు రమణ, సుగుణ యిద్దరే బిడ్డలు. చదువులో రమణ ఎంత చురుగ్గా వుండేవాడో సుగుణ అంత వెనుకబడి పోతుండేది. అందుకే సుగుణ రమణలా పెద్ద చదువులకు వెళ్ళలేకపోయింది. తన కొడుక్కి యింజనీరింగ్‌లో సీటొచ్చిందని తెలిసిన రోజున... జానకిరామయ్య ఆనందానికి అవధులు లేవు.

తన కొడుకు యింజనీర్ కాబోతున్నాడని జానకిరామయ్య సంబరపడిపోయాడే తప్ప రమణ యింజనీరింగ్ చదువు కోసం తమ ఆస్తి సగానికి పైగా హరించుకుపోయిందని ఆయన ఏనాడూ పట్టించుకోలేదు. యశోదమ్మ మాత్రం అప్పుడప్పుడు కరిగిపోతున్న ఆస్తి గురించి భర్తతో ప్రస్తావిస్తూ వుండేది.

"రమణ గొప్ప చదువులు చదువుకుని యింజనీర్ కావాలి అంతే. దానికోసం నా ఆస్తినే కాదు అవసరమనుకుంటే నా తలను కూడా తాకట్టు పెట్టగలను. అసలు బిడ్డల చదువుకోసం ఉపయోగపడని ఆస్తులు ఎన్నివుంటే మాత్రం ప్రయోజనమేమిటి"– అంటూ భార్యతో

వాదించేవాడు జానకీరామయ్య

రమణ యింజనీరింగ్ ఫైనలియర్లో ఉన్నప్పుడు హాస్టల్లో మెస్ బిల్ చాలా అయిందని ఆ బిల్ కట్టకుంటే పరీక్షకు తనను కూర్చోనివ్వరని కనుక వెంటనే రెండు వేల రూపాయలను పంపించమని ఓసారి ఉత్తరం రాశాడు జానకీరామయ్య అప్పటికే ఆవూళ్ళో చాలామందికి అప్పులు పడ్డాడు పాత అప్పులు తీర్చకనే మళ్ళీ తను అప్పు అడగడం భావ్యం కాదనిపించిందాయనకు

అందుకే డబ్బు కోసం ఆయన తన కోడెలను రెండింటిని అమ్మేశాడు ఒంగోలు కోడెల్లా అవి చాలా పుష్టిగా వుండేవి ఆ కోడెలంటే జానకీరామయ్యకు ప్రాణం అవి వాళ్ళ యింట్లోని ఆవులకు పుట్టాయి రోజూ స్వయంగా ఆయన వాటికి బుట్టమేత పెట్టేవాడు నోరు లేని ఆ మూగజీవులపై కొండంత మమకారాన్ని పెంచుకున్నాడాయన

ఆ కోడెల మీద జోరీగలు వాలితే జానకీరామయ్య మనసు గిజగిజలాడేది మమకారం పెంచుకోవడానికి ఎదుటిప్రాణి మనిషే కానవసరం లేదు కోడెలను పొరుగూరి వారికి అమ్మేసి మూడు వేల రూపాయలను అందుకుంటుంటే జానకీరామయ్య చేతులు వణికాయి ఊరి పొలిమేర వరకు ఆ కోడెల్ని సాగనంపి కొనుగోలు దారుల చేతికి వాటి పగ్గాలను అందించి తిరిగి యింటికి వస్తుంటే జానకీరామయ్య కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి

రమణ యింజనీరింగ్ పాసయ్యాడు వెంటనే అతడికి జబల్‌పూర్‌లో ఉద్యోగం వచ్చింది ఆ సమయంలోనే సుగుణకో సంబంధం కూడా వచ్చింది ఉన్న కొద్ది పొలాన్నీ అమ్మేసి కూతుర్ని ఓ యింటిదాన్ని చేస్తే తమ బాధ్యత కూడా చాలా వరకు తీరిపోతుందని యశోదమ్మ జానకీరామయ్యలు నిర్ణయించుకున్నారు

నీతో ఓ ముఖ్యమైన విషయం గూర్చి మాట్లాడాలి వెంటనే బయలుదేరిరమ్మని తండ్రి రాసిన ఉత్తరం చదివి రమణ వారం రోజులు సెలవు పెట్టి జబల్‌పూర్ నుండి వచ్చాడు సుగుణకు వచ్చిన పెళ్ళి సంబంధం గురించి తండ్రి చెప్పగా మరుసటి రోజే రమణ నాయుడుపేట వెళ్ళి ఆ అబ్బాయిని చూసి వచ్చాడు

నాన్నా! ఆ అబ్బాయి నాకెందుకో నచ్చడం లేదు పైగా మన సుగుణను పల్లెటూళ్ళో వ్యవసాయం చేసుకునే వాడికిచ్చి కట్టబెట్టడం నాకిష్టం లేదు ఏదైనా ఉద్యోగం చేశే అబ్బాయిని చూడండి కట్నం గురించి మీరు బెంగపెట్టుకోకండి ఉన్న పొలం అమ్మేద్దాం అది చాలకుంటే మిగిలిన డబ్బు సంగతి నేను చూసుకుంటాను

రమణ అలా అనగానే యశోదమ్మకు చాలా సంతోషం వేసింది జానకీరామయ్య కూడా కాదనలేక పోయాడు మరో ఆరునెలల తర్వాత రమణే స్వయంగా చెల్లెలికి ఓ సంబంధం చూశాడు అబ్బాయి ఉద్యోగి అందంగానే వున్నాడు కానీ కట్నం విషయమే జానకీరామయ్యకు కొంత యిబ్బంది వేసింది

రమణా! ఈ సంబంధం నాకు అన్ని విధాలుగానూ నచ్చిందిరా ఎటొచ్చి కట్నం దగ్గరే కాస్త యిబ్బందిగా వుంది కట్నంగా పాతికవేలు పాతిక సవరల బంగారం యింకా లాంచనాలూ పెళ్ళిఖర్చులూ అన్నీ కలిపితే చాలా అవుతుంది ఇదంతా చూస్తుంటే ఈ సంబంధంతో మనం తూగలేమనిపిస్తోంది- అన్నాడు జానకీరామయ్య

అదేమిటి నాన్నా! డబ్బుకు బయపడి బంగారంలాంటి సంబంధాన్ని వదులుకుంటామా? ప్రస్తుతానికి కట్నం కొంత యిచ్చి మిగిలింది సంవత్సరం లోగా యిచ్చేస్తామని అడిగి చూద్దాం మీరు సరే అనండి మిగిలిన ఏర్పాట్లన్నీ నేను చూసుకుంటాను సుగుణకు కూడా ఈ సంబంధం బాగా నచ్చింది – అన్నాడు రమణ

సరే అనేశాడు జానకీరామయ్య

ప్రస్తుత్తం పదివేలు మాత్రమే యిస్తామని మిగిలిన పదిహేనువేలు సంవత్సరం లోగా యిచ్చేస్తామని అలా యివ్వకపోతే మా సుగుణను మీ యింట్లోంచి పుట్టింటికి పంపెయ్య వచ్చునని పెళ్ళి కొడుకు వాళ్ళతో ఒక ఒప్పందం చేసుకున్నాడు రమణ జానకీరామయ్య మర్యాదస్తుడని తెలుసుకున్నాక వాళ్ళీ ఒప్పందానికి సరేనన్నారు

జానకీరామయ్య పొలం అమ్మేశాడు ఉన్నంతలో ఏలోటూ రానివ్వకుండా కూతురి పెళ్ళి జరిపించి సుగుణను కాపురానికిపంపించేశాడు ఇక వాళ్ళకు మిగిలింది కేవలం పదిహేనువేలు అప్పు నీడనిచ్చే ఆ యిల్లు మాత్రమే తన కొడుకు బోలెడంత సంపాదిస్తున్నాడు గనుక అప్పు తీర్చడం పెద్ద కష్టం కాదనుకున్నాడు జానకీరామయ్య

కానీ ఆయన అంచనాలూ ఊహలూ తలక్రిందులై పోయాయి రమణ నుండి వచ్చే డబ్బు మొత్తం ఉత్తరాల సంఖ్య చాల వరకు క్రమంగా తగ్గిపోయింది అప్పు పడిన కట్నం డబ్బు గురించి జానకీరామయ్య ఉత్తరాల్లో ఎన్నిసార్లు రాసినా రమణ దాన్ని పట్టించుకునే వాడు కాదు సంవత్సరం గడిచిపోయింది

సుగుణను వాళ్ళ అత్తయ్య పుట్టింటికి వెళ్ళగొట్టింది జానకీరామయ్య గాబరా పడిపోయాడు కొడుకు ఉద్దేశ్యం ఏమిటో ఆయనకు



అవగతం కావడం లేదు తాడో పేడో తేల్చుకొందామని ఆయన నిర్ణయించుకున్నాడు వెంటనే కరణాన్ని వెంట పెట్టుకుని గంగా కావేరి ఎక్స్‌ప్రెస్‌లో జబల్‌పూర్‌కు బయలుదేరాడు జానకిరామయ్య

జబల్‌పూర్‌లో అడుగు పెట్టిన అరగంటలోనే సత్యం తెలుసుకున్న జానకిరామయ్య శిలలా బిగుసుకుపోయాడు అతడిలో మానవజాతి పైనున్న విశ్వాసం అడుగంటి పోయింది పర్వతాలను సహితం కుదిపెయ్య గలిగిన రమణా! అనే శోక జానకిరామయ్య గుండెల్లోంచి ఉబికి వచ్చి అతడి గొంతులోనే సమాధి అయిపోయింది

నేనూ ఒకింటి వాడినయ్యాను నా కిష్టమైన అమ్మాయిని నేను పెళ్లి చేసుకున్నాను మీకు ముందు చెబితే ఈ కులాంతర వివాహానికి మీరొప్పుకోరని నాకు తెలుసు ఇప్పుడు మేము కాపురం కూడా పెట్టేశాం మాకూ ఖర్చులుంటాయి ఇక మీకు డబ్బు పంపడం నావల్లా కాదు ఒక్క పైసా కూడా నేనిక మీకు పంపలేను

రమణ అలా మాట్లాడుతుంటే ఇతడు తన కొడుకేనా అన్పించింది జానకిరామయ్యకు ఎంతగా మారిపోయ్యాడు వీడు! వీడిలో దారుణమైన ఈ మార్పు ఎలా సంభవించిందీ? ఆఖరికి కొడుకూ తండ్రి మధ్య వుండవలసిన పవిత్రమైన అనుబంధం కూడా ఆర్థిక సంబందాల చట్రంలో యిరుక్కుపోయిందన్న మాట

జబల్‌పూర్ నుండి తిరుగు ముఖం పట్టారు కరణం జానకిరామయ్య రైల్లో కూర్చుని కిటికీ లోంచి బయటకు చూస్తూ జన సమ్మర్థంతో కూడుకున్న ఈ అనంత ప్రపంచంలో మనిషెప్పుడూ ఒంటరి వాడే అని మనసులో అనుకున్నాడాయన సుగుణ మనసులో మెదలగానే జానకిరామయ్య కళ్లు అశ్రుపూరితాలయ్యాయి

జబల్‌పూర్‌లో మోటార్ స్టాండ్ అనే ఓ ప్రాంతం వుంది అక్కడే వున్న దాల్‌చంద్ నారాయణ్‌దాస్

విలాపాగ్నులు

జైన్ కాలేజికి పక్కన సహీద్ భగత్‌సింగ్ స్మారక బవన్ అనబడే ఓ బవనం వుంది జబల్‌పూర్‌లోని తెలుగు అసోసియేషన్ వాళ్లు అప్పుడప్పుడు ఆ బవనంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ జరిపిస్తుంటారు ఆ సందర్భంలో ఆ సిటీలోని తెలుగు వాళ్ళంతా అక్కడ కలుసుకుని పరిచయాలు చేసుకుంటూ వుంటారు

ఓ సారి రమణకు పద్మ అనే తెలుగమ్మాయి అక్కడే పరిచయమైంది పద్మవాళ్లు పాతికేళ్ల క్రితం ఆంధ్ర నుండి వచ్చి యిక్కడే స్థిర పడిపోయారు రమణకు పద్మతో ఏర్పడ్డ పరిచయం క్రమంగా ప్రేమగా మారడం వాళ్ల ప్రేమని పద్మ తల్లి తండ్రులు అంగీకరించడం జరిగింది పద్మ మెడిసన్ ఆఖరి సంవత్సరం చదువుతోంది

పద్మని పెళ్లి చేసుకుంటే యిద్దరినీ అమెరికాకు పంపించే ఏర్పాటు కూడా చేస్తామని పద్మ తల్లితండ్రులు రమణకి ఆశ కూడా చూపారు కులాలు వేరు కనుక తన తల్లి తండ్రులు ఆ పెళ్లికేమాత్రం ఒప్పుకోరని రమణకు తెలుసు అందుకే చెప్పకుండా రమణ పద్మని పెళ్లి చేసుకుని వేరు కాపురం పెట్టాడు తన తల్లి తండ్రులకు డబ్బు పంపించేందుకు రమణ చేసిన ప్రయత్నాన్ని పద్మ విఫలం చేసింది

కరణం ద్వారా విషయం తెలుసుకున్న యశోదమ్మ బావురమంది సుగుణ కూడా కన్నీళ్లు కుక్కుకొంది

ఎందుకు మీరలా ఏడవడం? నేనింకా బ్రతికే వున్నాను వాడు దబ్బివ్వక పోయినంత మాత్రాన మనం బ్రతకలేమా? సుగుణను అత్తవారింటికి పంపలేనా? ఈ యిల్లు అమ్మేస్తాను పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తాను బిడ్డల్ని పెంచాలే తప్ప వాళ్ళపై ఎలాంటి ఆశల్ని పెట్టుకోకూడదే - అంటూ బార్యని ఓదార్చాడు జానకిరామయ్య

తండ్రి నిర్ణయం విన్న సుగుణ తన వల్లి యిన్ని బాదలు వచ్చాయని బావించి ఉదయం కల్లా బావిలో శవమై తేలింది కూతురి శవాన్ని కౌగిలించుకుని బావురమంది యశోదమ్మ తన చెల్లెలి మరణ వార్తని టెలిగ్రాం ద్వారా తెలుసుకున్న రమణ దహనక్రియలకు హాజరయ్యే అవకాశం అప్పటికే దాటిపోయింది గనుక కర్మకాండలకి తొమ్మిదవ రోజు వచ్చి చెల్లెలి కోసం కన్నీళ్లు పెట్టుకున్నాడు

కొడుకును చూడగానే జానకిరామయ్య రెచ్చిపోయాడు ఒరేయ్! ఎందుకొచ్చావిక్కడికి? ఏ ముఖం పెట్టుకుని మళ్లీ యిటొచ్చావు? వెళ్లు యింకెప్పుడూ రాకు నిజంగా నీ ఒంట్లో నారక్తమే ప్రవహిస్తుంటే మళ్లీ ఈ చాయలకు రావు నీ ముఖం యిక చూపించవు నీలాంటి కొడుకు ఏ తండ్రికీ పుట్టకూడదు

జానకిరామయ్య గారూ! మీరు అనవసరంగా ఆవేశ పడకండి జరిగిందేదో జరిగిపోయింది ఇక అదంతా తవ్వుకోవడం ఎందుకు? - సర్ది చెప్పబోయాడు కరణం

కరణం గారూ! వీడు మాకు చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడనీ గానీ పెళ్లాం చేతల్లో వుంటూ మాకు డబ్బులు పంపించడం లేదని గానీ నాకు వీడిపై ఎలాంటి కోపమూ లేదండి ఎవడి జీవితం వాడిది కొడుకైనంత మాత్రాన వీడి జీవితాన్ని నేను శాసించను కానీ నా కూతురిని చంపే అధికారం వీడి కెక్కడుందండి? ఆ రోజు ఆ సంబందం నిశ్చయించింది కట్నం అప్పు పెట్టింది వీడు కాదూ? ఆ రోజు కట్నం సంగతి నాకు వదిలెయ్యండని వీడు గొప్పలు చెప్పకుండా వుండి వుంటే మాకు తగిన సంబందం మేము చూసుకునే వాళ్లం గదా అది బావిలో పడి చచ్చిందంటే కారణం వీడు ఇలాంటి దౌర్భాగ్యుడికి చెల్లెలిగా పుట్టడం దాని దురదృష్టం మాకు వీడు కొడుకుగా పుట్టడం అది మా దురదృష్టం వెళ్లిపోరా! నీ పాపిష్టి ముఖాన్ని మాకు చూపెట్టకు - అంటూ ఉద్రేకంతో ఊగిపోయాడు జానకిరామయ్య

అంతే తండ్రి మాటలతో రోషం పుట్టి ఆనాడు వెళ్లిపోయిన రమణ మళ్లీ యిప్పటి వరకు తల్లితండ్రుల ముఖం చూడలేదు యశోదమ్మ ఎన్ని ఉత్తరాలు రాసినా రమణ నుండి ఒక్క ఉత్తరానికి కూడా బదులు రాలేదు చివరకు తండ్రి చావు బ్రతుకుల నడుమ వున్నాడని నిన్నే కలవరిస్తున్నాడని ఉత్తరాలు ఎన్ని రాసినా టెలిగ్రాం యిచ్చినా రమణ రాలేదు

★ ★ ★ ★ ★

ఆ యింటి వరండాలో స్తంబానికి ఆనుకుని కూర్చుని వున్న యశోదమ్మకు యింటి గేటును ఎవరో నెట్టుతున్నట్టు శబ్దం విన్పించింది 'రమణ మన రమణ వచ్చాడండీ అంటూ గట్టిగా భర్తతో చెప్పబోయిన యశోదమ్మ ఎదురుగా కన్పించిన ఆ దృశ్యాన్ని చూడగానే మూగదైపోయింది

అక్కడ ఆ యింటి గేటును మెల్లగా కొమ్ములతో నెట్టుకుంటూ ముసలి ఎద్దు రెండు లోపలికి



కె ఏ కె పాలకొల్లు

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను మా దూరపు బంధువే కాని వాళ్ళు అంతస్తు కలవాళ్ళు నాది మిడిల్ క్లాస్ ఈ మాట అడిగితే మౌనం వహిస్తూంది ఏం చెయ్యమంటారు?

● మౌనం అర్ధాంగికారం అని మటుకు అనుకోవద్దు ' తరవాత బాధపడతారు? మీ మనసులో అంతస్తు లెక్క ఎప్పుడొచ్చిందో - అప్పుడే ప్రేమ సంగతి మరిచి పోయి వుండాలి

బి ఎన్ ఆర్ బెంగుళూరు

★ కొందరు నన్ను అన్యాయంగా జైలుకి పంపారు దగ్గరలో విడుదల కాబోతున్నాను నన్ను జైలుకి పంపిన ఆ దౌర్జన్యపరులని ఏమేమో చేయాలనుకున్నాను దానికి మీ సలహా ఏమిటి అక్కా?

● నువ్వు తప్పు దారిన ఆలోచిస్తున్నావు తమ్ముడూ దౌర్జన్యపరులు - ఒకసారి నిన్ను దెబ్బతీశారు మళ్ళీ ఎందుకు వారి జోలికి పోవడం? దుష్టులకి దూరంగా వుండాలన్న సంగతి మరిచిపోతే ఎలా? వచ్చి కొత్త జీవితానికి నాంది పల్కు నా సలహా అదే కక్ష తీర్చుకోవడం సహజం కాని క్షమించ కల్గడం ఔన్నత్యం

ఎల్ జి ఆర్, కె ఆర్ ఎన్ గుంటూరు

★ ప్రేమగుడ్డిది అయితే మరి చెవిటి వారు మూగ వారు ఎవరు?

● మగవారు కాదా??

ఎస్ ఎన్ నారాయణపేట

★ హిందువుల ఏకత ఎందుకు చెడిపోతోంది?

● డైవర్సిఫికేషన్ ఆఫ్ గాడ్స్- ఐక్యతని చెడుపుతున్నారు దేవుడొక్కడే అంటూ యిన్ని రూపాల్లో వుంటే - ఎలా?!

బి ఎస్ ఆర్ ఇచ్ఛాపురం

★ ది క్రీమ్ ఆఫ్ సొసైటీ యీజ్ ది యూత్ ఆఫ్ ది డే?

● ఎస్ అందుకే కద ఇంత అజీర్ణం!

బి ఎల్ రాజమండ్రి

★ పురుషాధిక్యతగల యీ సమాజంలో భర్తకి ఉన్నత సన్మాన సత్కారాలు జరుగుతూంటే భార్య సంతోషం వర్ణనాతీతంగా వుంటుంది అలాగే భార్యకి సన్మానాలు సత్కారాలు జరుగుతూ వుంటే భర్తకి అలాగే వుంటుందా?

● ఉండదు దీనిలో ఏముందని చెప్మా! దీనికి సన్మానం చేస్తున్నారు? అనుకోవచ్చు సన్మానాలు చూడ్డానికి రాడానికి సిగ్గుపడవచ్చు- చెప్పలేం! కూడావుండి దండలు మోసేవాళ్ళూ వుంటారు- వారు భార్యలనే సూర్యుల వెనుక వెళ్లేవాళ్ళు అని శూరులనుకునే మగాళ్ళు అనుకుంటూ వుంటారు వెళ్లక్కర లేదులే ఒప్పుకోకు అంటూ ముందు జాగ్రత్త పడేవాళ్ళూ వుంటారు నా ముప్పయి మూడేళ్ల సాహితీరంగ అనుభవంలో - నేను చాలా రకాల వాళ్లని చూశాను చూస్తున్నాను!

స్వప్నసుధ విజయవాడ

★ మీరు బెదిరించినట్లు భూతంలా లేరు మీ వెండి జుట్టు మీ కెంత హుందా నిచ్చిందో గమనించారా?

● ఏం లాభం? నా స్నేహితులని బిత్రి చేస్తూందంటున్నారు!

బి ఆర్ బి కోరుకొండ,

★ పోలీసువారు కాకీ బట్టలే ధరిస్తారెందుకు?

● మాసినా తెలియకుండా వుంటాయని!

ఏ కె ఆర్ వి హైదరాబాదు

★ కై అంటే!

● కూచి!!

ఎస్ వి, సంగంజాగర్లమూడి

★ దేవుని ఎదుట ప్రమాణం చేసి నిజం చెప్పండి, ఆడవాళ్ళు సిగ్గు నటిస్తారు కదూ?

● ఈ మాత్రానికి దేవుణ్ణి లాగుతా వెందుకయ్యా? ఆడవాళ్లకి సిగ్గు సహజమే నటంచవలసిన అవసరం మగవాళ్లకే

బి ఎన్ వి పి, నెల్లూరు

★ మీ ప్రశ్నావళి నాకు బాగా నచ్చింది పక్షపాతం లేకుండా జవాబులిస్తారు మెనీ థాంక్స్ సూపర్ స్టార్ కృష్ణ గారిపై మీ అభిప్రాయం?

● మీరే అంటున్నారుగా సూపర్ స్టార్ అని సూపర్ స్టారే కాదు మంచి మనిషి కూడా

బి కె ఆర్, సోంపేట

★ మాంగల్యానికి మనసుకి వున్న పవిత్రతలో ఏది గొప్పది? హైందవ సంప్రదాయంలో మాంగల్యానికి అంత ప్రాధాన్యం ఎందుకిచ్చారు?

● ఆడదాని పవిత్రత మీదనే వంశ పవిత్రత ఆధారపడి వుంది గనుక □

వస్తున్నాయి వాటిని చూడగానే, చాలా ఏళ్ళ క్రితం తమ యింట్లోంచి అమ్మకంపై వెళ్ళిపోయిన కోడెలే అవి అని యశోదమ్మ సులభంగానే గుర్తు పట్టగలిగింది ఆ దంపతుల లాగే ఆ కోడెలు కూడా ముసలివైపోయాయి

లోపలికి వచ్చిన ఆ ఎద్దులు యశోదమ్మ ముందు నిలబడ్డాయి అందులో ఒక ఎద్దు యశోదమ్మను చేతిని నాలుకతో మెల్లగా నాకసాగింది వెంటనే యశోదమ్మ తన కుడి చేతిని ముందుకు చాపి గంగడోలును దువ్వ సాగింది మరో ఎద్దు ఆ మంచం మీద పడుకుని మూలుగుతున్న ఒకనాటి తమ యజమాని జానకీరామయ్య వేపు పరామర్శిస్తున్నట్లుగా చూడసాగింది

అవసాన దశలో తండ్రిని చూడడానికి రాకుండా వుండేందుకు వాడేమైనా మనసూ మమకారాలూ లేని పశువు గానీ అనుకున్నావా? - అని తన భర్తను ఓదారుస్తూ నాలుగు గంటల క్రితం ఆ వరండాలో శంకరయ్య అన్న మాటలు హఠాత్తుగా యశోదమ్మ స్మృతిపథంలో మెదిలాయి

మనుషులలోనూ జంతు స్వభావం గల వాళ్ళు వుండొచ్చు అందుకు తార్కాణం తన కన్నకొడుకే జంతువులలోనూ మనసూ మమకారాలు గల జీవాలు వుండొచ్చు అందుకు తార్కాణం ఈ పశువులు

నోరూ వాయీ లేని ఈ పశువులు గడ్డి తినే ఈ పశువులు తన కొడుకు చదువు కోసం ఈ యింట్లోంచి అమ్ముడుపోయాయి అయినా యిప్పటికీ ఈ యింటి పరిసరాలనూ ఈ యింట్లోని వ్యక్తులనూ యివి మరిచి పోలేకపోయాయి

కానీ నవమాసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తన కొడుకు ఈ యింటిని విస్మరించాడు ఏ తల్లితండ్రులు కాశీ ప్రయాగాది పవిత్ర భూముల కంటే విమలతరమో ఆ తల్లితండ్రులనే పూర్తిగా విస్మరింపగలిగాడు

ఇహ పరాలను సాధించే హితమిచ్చిన తండ్రి చావు బ్రతుకుల నడుమ ఉన్నాడని తెలిసినా ఆ తండ్రిని ఆఖరి చూపైనా చూడడానికి కొడుకు రాలేకపోయాడు

ఆ ఉదయం యశోదమ్మ వాళ్ళింటికో వృద్ధుడు వచ్చాడు గతంలో మూడు వేల రూపాయలను జానకిరామయ్య కిచ్చి ఆ ఎడ్లను పట్టుకుపోయిన మనిషతడు

రాత్రి వేరుశెనక్కాయల బస్తాలను ప్రక్కవూర్లో కొని వాటిని తీసుకుపోదామని బండి కట్టుకుని ప్రక్కూరికి వచ్చానమ్మా ఎద్దుల్ని చెట్టుకి కట్టేసి నేను పని మీద వూళ్ళోకి వెళ్ళి వచ్చేసరికి ఎద్దులక్కడ లేవు పగ్గాలు తెంపుకుని ఎటో పోయాయి ఆ వూరి పొలాల్లో రాత్రంతా వెదికాను

ఎప్పుడో మీ యింట్లోంచి కొనుక్కుపోయిన ఎద్దులు గదా వాడుక తప్పకుండా మీ యింటి కొచ్చాయేమో అని యిటు వచ్చానమ్మా - అన్నాడతడు కన్నబిడ్డ గుండెని కరిగించలేని ఆ తల్లితండ్రుల విలాపాగ్నులు పశువుల గుండెల్ని కరిగించగలిగాయి పెరట్లో గడ్డి తింటున్న ఆ పశువులను ఆ వృద్ధుడికి చూపెట్టింది యశోదమ్మ □